అక్రమ అరెస్టులను ఖండించాలి

పహాడీషరీఫ్ పీఎస్‌లో కార్పొరేటర్ సుక్క శివకుమార్


మీర్‌పేట పీఎస్ వద్ద నినాదాలు చేస్తున్న అరెస్టు అయిన బీఆర్ఎస్ నాయకులు

సరూర్‌నగర్ పోలీసులు అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులు

బాలాపూర్ పోలీసులు బీఆర్ఎస్ మీడియా సెల్ కన్వీనర్ నిల్వేరు సాంబశివను అరెస్టు చేసి పోలీస్ వాహనంలో తీసుకపోతున్న దృశ్యం

బడంగ్‌పేట : అక్రమ అరెస్టులను ఖండించాలని బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రా మిడి రాంరెడ్డి, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షుడు శిల్వేరు సాంబశివ ప్రశ్నించారు. ఆదివారం మహేశ్వరం నియోజక వర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. తెల్లవారు జాము నుంచి అరెస్టుల పర్వం మొదలైయింది. కొం దరు నాయకుల ఇండ్ల దగ్గర పోలీస్‌బందోబస్తు, హౌస్ అరెస్టులు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ.. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భువనగిరిలో కాంగ్రెస్ గుండాలు బీఆర్ఎస్ కార్యాలయంపై దాడిచేసి ఫర్నిచర్ ధ్వంసం చేస్తే బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని అడిగారు. సీఎం చేస్తున్న అక్రమాలను నిలదీస్తే అక్రమ అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి కాంగ్రెస్ వారు చేస్తే మహేశ్వరం నియోజక వర్గంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందని,. విషయం తెలియని వారిని కూడా అరెస్టు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదన్నారు. పహాడీషరీఫ్ పీఎస్‌లో కార్పొరేటర్ సుక్క శివకుమార్, కౌన్సిలర్ రెడ్డిగల్ల సుమన్, బాలాపూర్ పీఎస్‌లో శిల్వేరు సాంబశివ, కో – ఆప్షన్ సభ్యులు రఘునందన్ చారి, కళ్లెం ఎల్లారెడ్డి, అత్తాపూర్ శ్రీనివాస్ రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. మీర్‌పేట పోలీసులతో బీఆర్ఎస్ నాయకులు రామిడి రాంరెడ్డి, అర్కల కామేశ్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి ఉన్నారు.

దాడిచేసిన వారికి రక్షణ

చంపాపేట : దాడులు చేసిన కాంగ్రెస్ వారికి పోలీసులు రక్షణ కల్పిస్తూ బీఆర్ఎస్ శ్రేణులను అప్రజాస్వామికంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నానని బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ కార్యాలయాలపై కాంగ్రెస్ గుండాలు దాడి చేసి పోలీసుల సాక్షిగా ఫర్నిచర్‌ను ధ్వంసం చేసిన చర్యలను ఖండిస్తూ ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు ఎక్కడికక్కడ చేపట్టిన నిరసన కార్యక్రమాలు చేపట్టారు. వాటిని వెనువెంటనే భగ్నం చేసే కుట్రతో ప్రభుత్వం, పోలీసులు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పీఎస్ వద్ద ఉంచారు చంపాపేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, ముఖ్య నాయకుడు సత్తిరెడ్డిని సరూర్‌నగర్ పోలీసులు అరెస్టు చేసి పీఎస్‌లో నిర్బంధించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ వారికి పోలీసులు రక్షణ కల్పిస్తూ, బీఆర్ఎస్ శ్రేణులను అక్రమంగా అరెస్టు చేయడం ఏమిటని విమర్శించారు. ఇలాంటి చర్యలతో బీఆర్ఎస్‌ను నిలువరించాలని చూడడం కాంగ్రెస్‌కు కలగానే మిగులుతుందన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా


కందుకూరు : మాజీ మంత్రి. ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ని కలిసిన నాయకులు

కందుకూరు, జనవరి 12 : గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ మంత్రి. ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. తెలిపారు. అగర్‌మియగూడ మాజీ సర్పంచ్, ఈర్లపల్లి బూపాల్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వడ్డెపల్లి రేవంత్‌రెడ్డి ఆమెను కలిసి గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరగా.. వెంటనే స్పందించి రూ.20 లక్షలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వంతో పోరాడి నిధులను తీసుకువస్తానని, తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజల ఆశయాలను నెరవేరుస్తానన్నారు. కార్యక్రమంలో లిక్కి జంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, పెద్ది రాజు, సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

తెలుగు పాఠ్యాంశంగా ఉండాలి

బడంగ్‌పేట : కార్పొరేట్ పాఠశాలల్లో తెలుగు పాఠ్యాంశం బోధన ఉండాలని మాజీ విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందిహిల్స్‌లోని శాంటినోస్ గ్లోబల్ స్కూల్ 8వ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

కేసీఆర్ విద్యకు ప్రాధాన్యత ఇచ్చారు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విద్యకు ప్రాధాన్యత ఇచ్చారని, ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణకు కోట్ల నిధులు కేటాయించారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అర్కల భూపాల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు దీప్‌లాల్ చౌహాన్, అర్కల కామేశ్ రెడ్డి, సిల్వేరు సాంబశివ, మహిళా అధ్యక్షురాలు జలాల్పూర్ సునిత బాల్ రాజ్, ప్రభాకర్ రెడ్డి, నర్సిరెడ్డి, పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు న్యాయపోరాటం

మన్సూరాబాద్, జనవరి 12 : ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు న్యాయపోరాటం చేస్తామని ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి బత్తిన సుధాకర్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆదివారం ఎల్బీనగర్‌లోని అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద వెయ్యి గొంతికలు, లక్ష డప్పుల మహాప్రదర్శన నిర్వహించారు. బత్తిన సుధాకర్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయమన్న విషయాన్ని గుర్తించి న్యాయంవైపు నిలబడితే కొందరు వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, రాజు, లింగం, పరుశరాములు, పుల్లయ్య, లోకయ్య, రంగయ్య పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన
వారికి బహుమతులు

సైదాబాద్, జనవరి 12 : సంక్రాంతిని పురస్కరించుకొని కరణ్‌బాగ్ కాలనీ రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ముగ్గుల పోటీలు నిర్వహించారు. కాలనీలోని పార్క్–2 వద్ద నిర్వహించిన పోటీల్లో 32 మంది మహిళలు, బాలికలు పాల్గొన్నారు. ముగ్గురు న్యాయనిర్ణేతలు ఉత్తమ ప్రతిభను కనబర్చిన మోనిక (రూ.2,000, మొదటి బహుమతి), నాగలక్ష్మి (రూ.1,500, ద్వితీయ), రాజేశ్వరి (రూ.1,000 తృతీయ)లకు ఎంపిక చేశారు. వారికి కరణ్‌బాగ్ కాలనీ రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ప్రతినిధులు బహుమతులను అందజేశారు. అభినందించారు.

'క్రీడలతోనే స్నేహభావం ఏర్పడుతుంది'

కందుకూరు : ' క్రీడలతోనే స్నేహభావం ఏర్పడుతుందని రాచులూరు మాజీ ఉపసర్పంచ్ గడ్డమీది శివశంకర్ తెలిపారు. బేతు గోవర్ధన్‌రెడ్డి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఆర్‌పీఎల్ పోటీలను ఆయన ప్రారంభించారు. యువకులు కలిసిమెలిసి ఉండి, అన్నిరంగాల్లో రాణించాలని కోరారు. క్రీడల్లో రాణిస్తే భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో బేతు రాంరెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, నిర్వాహకులు, క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత..ఇద్దరు అరెస్టు

ఘటకేసర్, జనవరి 12: రేషన్ బియ్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి 3.5 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్న ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధి అవుషాపూర్‌లో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకాం..అవుషాపూర్‌లో యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం మల్కాపురం జోగ్య తండాకు చెందిన గుగులోతు నంది యా(58), గుగులోతు కిషన్(54) రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో వారిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారిని విచారించగా ప్రజల నుంచి తక్కువ ధరకు కొని రైస్ మిల్లులకు సరఫరా చేస్తునట్లు చెప్పారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి 3.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సంస్కృతిని రక్షించుకోవాలి

రామంతాపూర్: ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి

రామంతాపూర్ : మన సంస్కృతిని రక్షించుకోవాల్సిన అవసరముందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు వేసిన ముగ్గు లు,గంగిరెద్దుల ఆటలు, హరదాసుల కథలు ఆహుతులను ఎంతో ఆకర్శించాయి. అనంతరం విజేతలకు ఎమ్మెల్యే బహుమతులతో పాటు రూ. 10వేల నగదును అందజేశారు.కార్యక్రమంలోట్రాఫిక్ సీఐ లక్ష్మీమాధవి. అసోసియేషన్ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి,ఇంటెలిజెన్స్ డీఎస్పీ నర్సింహారెడ్డి,శిల్పారెడ్డి, నర్సింహారెడ్డి, రాజిరెడ్డి, వీరారెడ్డి, అర్జున్‌రెడ్డి,ధర్మారెడ్డి,శ్రీనివాసరావు,చంద్రశేఖర్‌రెడ్డి,రవీందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి,చిరంజీవి, మంజుల, స్వప్న,నరేంద్రచౌదరి పలువురు మహిళలు పాల్గొన్నారు.

మేడ్చల్ రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ని 4వ వార్డు కౌన్సిలర్ సరస్వతి ఆధ్వర్యంలో ఆ వార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇద్దరికి ప్రథమ, ద్వితీయ బహుమతి అందజేసి పాల్గొ న్న వారందరికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సరస్వతి, నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై అవగాహన ఉండాలి

మలక్‌పేట, జనవరి 12: ఎన్‌జీఓ సంస్థ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమని మలక్‌పేట ఎమ్మెల్యే బలాల అన్నారు. అసెజ్ వా (వరల్డ్ మిషన్ సొసైటీ చర్చ్ ఆఫ్ గాడ్ యంగ్ అడల్ట్ వర్కర్ వాలంటీర్ గ్రూప్ సంస్థ ఆధ్వర్యంలో సభ్యులు ఆదివారం వాహెద్‌నగర్ కాలనీ గోల్నాక బ్రిడ్జివద్ద 'షీ క్లీన్' పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. 250 మంది యువతీ, యువకులు చెత్తాచెదారాన్ని ఏరి ప్లాస్టిక్ సంచుల్లో నింపారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ.. ఎన్‌జీఓ సంస్థ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమం, వారిలో చైతన్యాన్ని పెంపొందించటం అభినందనీయమన్నారు. మన ఇంటిని, పరిసరాలను ఎలా పరిశుభ్రంగా ఉంచుకుంటామో అలాగే కాలనీలు, బస్తీలను ఉంచుకోవాలన్న సందేశాన్నిస్తూ నిర్వహించిన కార్యక్రమం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే ఇల్లు మాత్రమే పరిశుభ్రంగా ఉంటే సరిపోదని, మన చుట్టూ ఉన్న పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాన్ని సామాజిక బాధ్యతగా గుర్తించి ప్రతిఒక్కరూ పాటించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎన్‌జీఓ సంస్థ మేనేజర్ జెస్సీ మాట్లాడుతూ.. అసెజ్ అనేది చర్చ్ ఆఫ్ గాడ్ యొక్క సంస్థ అని, దాని చైర్‌ఉమెన్ జాహంగీర్‌జా స్ఫూర్తితో 'షీ క్లీన్' కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందని తెలిపారు. మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టి ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే బలాల హాజరవటం సంతోషంగా ఉందని, వారిసాయంతో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులైన యువతులతో పాటు దక్షిణ కొరియా, చైనాకు చెందిన పలువురు ప్రతినిధులు, యువతులు, పాత మలక్‌పేట డివిజన్ అధ్యక్షుడు షఫీ, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రపరిచిన అనంతరం విజయం సంకేతాన్ని చూపిస్తూ ఆనందాన్ని వ్యక్తంచేస్తున్న అసెజ్ వా వలంటీర్ గ్రూప్ సంస్థ సభ్యులైన దక్షిణ కోరియా, చైనా యువతీ, యువకులు, మలక్‌పేట ఎమ్మెల్యే బలాల

కార్యక్రమంలో పాల్గొన్న దక్షిణ కొరియా, చైనా యువతులను అభినందిస్తున్న మలక్‌పేట ఎమ్మెల్యే

పీఆర్‌జీటీఏ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

కార్యక్రమంలో మాట్లాడుతున్న పీఆర్‌జీటీఏ నాయకుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి

మన్సూరాబాద్ : ప్రొగెసివ్ రికగ్నైజ్డ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్ (పీఆర్‌జీటీఏ) మొదటి సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం మల్లికార్జుననగర్ నార్త్ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గం, ఇతర విభాగాలకు చెందిన నూతన కమిటీలను ఎన్నుకుని ప్రమాణ స్వీకారం చేశారు.

పీఆర్‌జీటీఏ రాష్ట్ర అధ్యక్షుడిగా వేమిరెడ్డి దిలీప్‌కుమార్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి, కోశాధికారిగా డా.ఇడికోజు నిర్మలానందం, సంయుక్త కార్యదర్శి, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా డా.ఇడికోజు శ్రీనివాసచారి, కార్యదర్శిగా నరహరిప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి, ఆఫీస్ బేరర్లుగా కొత్తూరు రామకృష్ణా రెడ్డి, పస్ల విద్యాసాగర్ నియమితులయ్యారు.

టీజీఎంఆర్ఈవీ స్టేట్ వింగ్ కార్యవర్గం..

మైనార్టీ గురుకుల రెసిడెన్షియల్ ఎంప్లాయీస్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పి. విజయ్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా చిడేటి లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడిగా చెలకాని సంజీవరెడ్డి, కార్యదర్శిగా సిద్దిపేట గంగారెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా సుభాని, సలహాదారుడిగా శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు.

ఎంజేపీబీసీ వెల్ఫేర్ ఎంప్లాయీస్..

మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా గుర్రం రమేశ్, ప్రధానకార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఏసు రత్నం, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా సంగీత, కార్యవర్గసభ్యులుగా ఎస్‌కే దావూద్, జానకి రాములు ఎన్నికయ్యారు.

టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యవర్గం

తెలంగాణ గురుకుల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రవీందర్‌రెడ్డి, కార్యదర్శిగా సద్దువచారి నియమితులయ్యారు.

వివేకానందుడు స్ఫూర్తి ప్రదాత

చంపాపేట : మన సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహానుభావుడు స్వామి వివేకానందుడని బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ మాజీ అధ్యక్షుడు చీర శ్రీనివాస్ అన్నారు. వివేకానందుడి జయంతి సందర్భంగా ఆదివారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కర్మన్‌ఘాట్‌లోని వివేకానందుడి విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులు వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి, ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, ఉమామహేశ్వర్, రమాదేవి, జగదీశ్ గౌడ్, బొంబాయి పాల్గొన్నారు.

మన్సూరాబాద్ : వివేకానందుడు యువతకు ఆదర్శమని సంస్కార భారతి రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆదివారం సహారాస్టేట్స్‌కాలనీ మొదటి గేటు సమీపంలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. కార్పొరేటర్ నర్సింహారెడ్డి, ఆర్ఎస్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

జడ్జెస్‌కాలనీలో..

మన్సూరాబాద్ డివిజన్ పరిధి జడ్జెస్‌కాలనీలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీశ్ యాదవ్, టంగుటూరి నాగరాజు, నాయకులు రుద్ర యాదగిరి, కాలనీ అధ్యక్షుడు చంద్రారెడ్డి పాల్గొన్నారు.

సైదాబాద్ : వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆదివారం సైదాబాద్ ఎస్బీ హెచ్ – బీ కాలనీ, ఎల్‌సీహెచ్ కాలనీ పార్క్‌లోని వివేకానంద విగ్రహాలకు సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి పూలమాల వేసి నివాళుల్పరించారు. వివేకానందుడి అశయాలను యువత ఆచరిస్తూ సమాజానికి మార్గదర్శకంగా నిలవాలన్నారు. యువతను సన్మామార్గంలో నడిపించటానికి తన సందేశాల ద్వారా స్ఫూర్తి కలిగించిన మహనీయుడన్నారు. కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, గజానంద్, గంగిశెట్టి రాజేశ్, నవీన్ బండారి పాల్గొన్నారు.

బడంగ్‌పేట : మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జిల్లెలగూడ లలితనగర్ చౌరస్తాలో వివేకానంద జయంతి నేపథ్యంలో ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు భిక్షపతి చారి, కీసర గోవర్ధన్ రెడ్డి, పెండ్యాల నర్సింహా, నాయకులు సోమేశ్వర్, యాదగిరి పాల్గొన్నారు.

కందుకూరు : వివేకానంద జయంతి సందర్భంగా దెబ్బడగూడలో యూత్ అధ్యక్షుడు కల్లెం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వివేకానందుడి విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, నాయకులు ఎల్మటి దేవేందర్‌రెడ్డి, సామ వెంకట్‌రెడ్డి, కల్లెం చెన్నారెడ్డి, సత్తిరెడ్డి, సురుసాని భూమిరెడ్డి, కొలను విఘ్నేశ్వర్‌రెడ్డి, పోరెడ్డి మాధవరెడ్డి, అమరవాది శ్రీనివాస్ గుప్తా, గోవర్ధన్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు. కొత్తగూడ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి, వినోద్‌గౌడ్, బొక్క సత్యనారాయణరెడ్డి, కృష్ణాగౌడ్, నరేందర్ ముదిరాజ్, మహేందర్, కిరణ్, అరవింద్ రెడ్డి, సుఖేందర్‌సుఖేందర్ రెడ్డి, మనిశ్వర్‌రెడ్డి, పరమేశ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

జడ్జెస్‌కాలనీలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి


కర్మన్‌ఘాట్‌లో స్వామి వివేకానందుడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు